



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 87 | 12-06-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## మోడీ పాలనలో సామాన్యుల
# బతుకు దుర్భరం



### మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

**న్యూఢిల్లీ,**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు.



Meenakshi Natarajan

---



## సంక్షోభంలో
# తృణమూల్ కాంగ్రెస్

### రాజ్యసభకు ఎంపి రాజీనామా ప్రకటన
### పార్టీని వీడిన ప్రకాశ్ చిక్ బరైక్

2

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది.

---




## నామినేషన్
# తిరస్కరణ వ్యవహారం

### సుప్రీం కోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్
### నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

2

---



## ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

2

### కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి

---

## కవిత టిఆర్ఎస్
# పార్టీకి చిక్కులు

### పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

2



ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం.

---

## ప్రకృతి పంటలే మన
# ఆరోగ్యానికి రక్ష



2

### రసాయన పంటలతో రకరకాల రోగాలు
### రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి.

---



2

## ఫ్యూచర్ సిటీని వంద శాతం రద్దు చేస్తాం

---

## సర్ ప్రక్రియపై
# ఎందుకంత భయం

2



సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు.

---

## ప్రత్యేక ప్రణాళికతో
# గోదావరి పుష్కరాలు

2



### భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుంద న్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

---

## గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ

### క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన చంద్రశేఖర్ రెడ్డి

**హైదరాబాద్,**

కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది. గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా పార్టీ గెలవడం లేదని చెప్పారు. గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ.. కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం చెలరేగింది. వీరిద్దరూ రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ తనను తిట్టారంటూ షబ్బీర్ అలీ ఆరోపించారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు క్రమశిక్షణ కమిటీ ముందు చంద్రశేఖర్ హాజరయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరించారు. షబ్బీర్ ఆలీ తీరుతో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

## దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా

### విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి

సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్‌ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని,







ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్‌ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్‌ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

## సుప్రీం కోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్

## నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక పక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు. 2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేదీ. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.

# ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

## రసాయన పంటలతో రకరకాల రోగాలు

## రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.

# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

## కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

:ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మిక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

## అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం

## వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పుకోదు

## జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి

## మీనాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు

## వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం

## మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

## భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

## రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



సిద్దిపేట,

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

## పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'ఒఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బాలికపై దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.

## తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ.

అక్షర కలం / ఇల్లెందు.



ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష సంఘటనను తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఖండించారు. చిన్నారి జీవితాన్ని ఛిద్రమయ్యేలా చేసిన ఇటువంటి దారుణానికి పాల్పడిన వ్యక్తికి సమాజంలో స్థానం లేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితుడు ఏ రాజకీయ పార్టీకి చెందినవాడైనా, ఎంతటి ప్రభావశీలుడైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని స్పష్టం చేశారు . బాధిత బాలికకు మెరుగైన వైద్యం, పూర్తి భద్రతతో పాటు న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఘటనలో బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. నిందితుడిని రక్షించేందుకు, దర్యాప్తును ప్రభావితం చేసేందుకు లేదా బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకురావడానికి ఎవరైనా ప్రయత్నించి ఉంటే, వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే వారిపైనా కూడ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నేరం చేసినవాడితో పాటు నేరస్థుడిని కాపాడే ప్రయత్నం చేసినవాడు కూడా చట్టం ముందు జవాబు చెప్పాల్సిందేననే సందేశం సమాజానికి వెళ్లాలని ఆయన కోరారు. బాధిత కుటుంబానికి తన పూర్తి సంఘీభావం ప్రకటిస్తూ, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రాచలంలోని లాడ్జీలు,బస్టాండ్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు.





అక్షర కలం / భద్రాచలం

భద్రాద్రికొత్తగూడెంజిల్లాఎస్పీఆదేశాల మేరకుగురువారంతెల్లవారుజామున పన్నెండు గంటల ముప్పై నిమిషాల నుండి ఉదయం ఐదు గంటల వరకు భద్రాచలంలోని లాడ్జీలు,బస్టాండ్లలోపోలీసులు ఆకస్మికతనిఖీలునిర్వహించారు. శాంతి భద్రతలకువిఘాతంకలిగించేఅనుమానిత వ్యక్తులు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడేవ్యక్తులధ్యేయంగాసోదాలుచేపట్టామనిడిఎస్పి. అరుణ్ కుమార్, తెలిపారు. భద్రాచలం పట్టణంలోని మొత్తం అరవైరెండులాడ్జిలతోపాటు స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఈ తనిఖీలు కొనసాగాయి. ఫింగర్ ప్రింట్ డివైస్లులు,డాగ్ స్క్వాడ్ బృందాలతోలాడ్జిలనుక్షుణ్ణంగాతనిఖీ లునిర్వహించారు. ఈసోదాలసమయంలో లాడ్జిల యజమానులు, మేనేజర్లు,సిబ్బంది యొక్క పూర్తి వివరాలు సేకరించి,లాడ్జిలలోఏర్పాటు చేసిన సీసీ కెమెరాలపనితీరును పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ కనీసం రెండు నెలల పాటు బ్యాకప్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకుఆదేశాలుజారీచేశారు. అంతేకాకుండా,లాడ్జి వెలుపల రహదారిపై వచ్చి పోయే వాహనాల కదలికలనుస్పష్టంగారికార్డుఅయ్యేలాకెమెరాలనురోడ్డువైపుఅమర్చాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

ఎవరైనాఅనుమానస్పదంగాకనిపించినట్లయితేపోలీస్. వారికితెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్.ఇన్స్పెక్టర్లు,స్పెషల్.పార్టీ.సిబ్బంది,మహిళా పోలీసులు,పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నిరుద్యోగులను నమ్మించి.. నిలువునా ముంచుతున్న దగాకోరు కాంగ్రెస్.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



ఓట్ల కోసం నిరుద్యోగులను వాడుకుని నయవంచన చేసిన రేవంత్ సర్కార్. బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య. అప్లికేషన్ ఫీజులను పెంచడం దుర్మార్గం. ఇదేనా ప్రజాపాలన అంటే..? నిరుద్యోగుల జేబులు కోత కోయడమేనా. తక్షణమే పెంచిన అప్లికేషన్ ఫీజులను తగ్గించాలని డిమాండ్ గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుద్యోగులతో కలిసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ...ఎన్నికలప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులూ ఉండవని నమ్మబలికి, తీరా అధికారంలోకి వచ్చాక రూ. 200 ఉన్న టీజీ పీఎస్సీ ఉద్యోగ అప్లికేషన్ ఫీజును ఏకంగా రూ. 1,000కి పెంచిన కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అప్లికేషన్ ఫీజులు 200 /- రూ. లు మాత్రమే ఉండేను..కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అప్లికేషన్ ఫీజులు 400% అంటే 1000/- రూ. లకు పెంచడం ముమ్మాటికీ నిరుద్యోగులను నిండా ముంచడమే. ఇది నిరుద్యోగుల ద్రోహి ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మబలికి నిరు ద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిన దుర్మార్గపు ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలు 16,978 మాత్రమే.. జాబ్ కాలెండర్ పేరుతో మోసం నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి మోసం విద్యార్థినిలకు స్కూటీలు మోసంమెగా డీఎస్సీ మోసం. నిరుద్యోగులతో గద్దెనెక్కిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నిరుద్యోగులను నిండా ముంచుతుంది జాగ్రత్త నిరుద్యో గులారా... పెంచిన అప్లికేషన్ ఫీజులను తగ్గించే వరకు నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్వి నిరంతరం పోరాటం చేస్తుందని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నిరుద్యోగులు నటరాజు, నరసింహ, ఇమ్రాన్, చక్రి, సునీల్, రాము, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్న12 సంవత్సరాల విశ్వసనీయ, అభివృద్ధి దేశ ప్రధాని నరేంద్ర మోడీ

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విశ్వసనీయ, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ పాలన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ. ఈరోజు ఇక్కడ ప్రెస్ మీట్ పెట్టడానికి ప్రధానమైన కారణం మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలో దేశవ్యాప్తంగా ప్రజల్లో పెరిన విశ్వాసం గురించి ప్రజలకు తెలియజేస్తూ నరేంద్ర మోడీ గారి 12 సంవత్సరాల పాలనలో దేశ నాయకత్వం భారతదేశ ప్రజల మధ్య ఏర్పడిన విడదీయరాని బంధాన్ని విశ్వాసాన్ని ప్రజల్లో నింపుతూ దేశంలో బిజెపి నేతంలోని ఎన్డీఏ లో భాగంగా దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందదాయకం 2014లో దేశ ప్రజలు నరేంద్ర మోడీ మొదటిసారిగా ఆశీర్వదించి దేశానికి సేవ చేయడానికి ఢిల్లీకి పంపారు ప్రధాని మోడీ ప్రజల అప్పగించిన బాధ్యతను ప్రజల యొక్క భవిష్యత్తును దేశ ఆర్థికతను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగారు అలాగే 2019లో మరింత బలంగా పార్టీ ఉద్భవించింది ముందు సారి కంటే ఈసారి భారీ విజయనందించడం దేశంలో ప్రధాని మోదీ పాలన సుపరిపాలన ఫలితాలు చాలా బాగున్నాయని పదులు స్పష్టం చేశారు నేడు ప్రజల విశ్వాసం సేవా అభివృద్ధి తో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విషయం మీకందరికి తెలిసిందే నరేంద్ర మోడీ గారు ప్రభుత్వ ప్రయోజనాలకు మొదటి హక్కు పేదలు, రైతులు యువత మహిళలకు ఉందని మోడీ ఎప్పుడు చెబుతూ ఉంటారు

గత 12 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం సబ్కా సార్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే నినాదంతో ప్రజల సంక్షేమ పాలనకు పునాదిగా మార్చింది ప్రభుత్వ పథకాలు కేవలం తగ్గడానికి పరిమితం చేయకుండా దేశ ప్రజల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చివరి వ్యక్తికి చేరేలా 100% సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుంది

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో 12 ఏళ్ల సేవా ప్రస్థానం అభివృద్ధి భారతానికి బలమైన పునాది!

25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు గుర్తింపు
58.15 కోట్ల జనధన్ ఖాతాలు
44 కోట్ల ఆయుష్మాన్ భారత్ కార్డులు
15.7 కోట్ల కుటుంబాలకు నూతనంగా నల్లా నీటి కనెక్షన్లు



1.46 లక్షల కిలోమీటర్ల రోడ్స్
12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం
10 కోట్ల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు
4 కోట్ల పక్కా ఇళ్ల నిర్మాణం
2.9 కోట్ల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు కోట్లాది మందికి ఉచిత రేషన్ సదుపాయం
జనధన్ ఖాతాల్లో 3 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు
9 కోట్లకు పైగా అటల్ పెన్షన్ యోజన సభ్యులు
58 కోట్లకు పైగా బీమా పథకాల లబ్ధిదారులు మరియు

సేవ, సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి మా యొక్క ఎజెండా మొన్నటికి మొన్న కొన్ని సంవత్సరాలుగా పశ్చిమబెంగాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలనుంచి పూర్తిగా ప్రయోజనం పొందలేకపోయారు రాజకీయ స్వార్థం అవినీతి చేస్తూ కేంద్ర పథకాలను నిరోధించే మనస్తత్వం బెంగాల్లోని ఇంతకుముందున ప్రభుత్వాలు చేశాయి అయితే ఈసారి బెంగాల్ ప్రజలు పేదలు రైతులు మహిళలు యువత పెద్ద ఎత్తున నరేంద్ర మోడీ పై విశ్వాసం ఉంచి బెంగాల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చాయి అలాగే దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సర్జికల్ స్ట్రైక్ వైమాహిక పుల్వామా దాడి ఆపరేషన్ సింధూర్ లాంటి విపత్తులను కూడా ఎదుర్కొని దేశ ప్రజలకు రక్షణ కల్పిస్తూ

నక్సల్ విముక్తి అలాగే కరోనా వచ్చి ఇతర దేశాలు అతలా కుతలం అవుతుంటే కూడా మనదేశంలో పటిష్టంగా దేశ ప్రజల మొత్తానికి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తూ అలాగే వ్యాక్సిన్ మైత్రి అనే పేరుతో ఇతర 90 ఈ పైగా దేశాలకు కూడా మన దేశం నుంచి వ్యాక్సిన్ ఎగుమతి చేసిన విషయం కూడా తెలిసిందే

మేకింగ్ ఇండియా అని స్వదేశీ వస్తువుల వాడకాన్ని పెంచారు

500 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశంలోని హిందువుల కళ అయోధ్య లో శ్రీరాముని దివ్య రామమందిర నిర్మాణం మరియు కాశీ విశ్వనాథ్ ఉజ్జయిని మహాకాల్ కేదార్నాథ్ బుద్ధ సర్కిల్ బ్రహ్మండంగా అభివృద్ధి చేసుకున్నాం

గతంలో రక్షణ రంగా సంబంధిత పరికరాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం గొప్ప మార్గదర్శకం

విదేశీ మారక విలువలు 67 లక్షల కోట్లు నిల్వ చేసుకున్నాం

రైల్వే ఆధునీకరణ 1330 స్టేషన్లో ప్రపంచ స్థాయిలో గర్వించ దగ్గ మెట్రో ఆధునికరణ విమానాశ్రయాలు 74 నుంచి164 కొత్త విమానాశ్రయాలకు శ్రీకారం చుట్టారు అభివృద్ధి మొత్తం దేశ ప్రజల ముందు కళ్ళకి కట్టినట్లు కనిపిస్తుంది కాబట్టే ప్రజలు అన్ని రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని విశ్వసిస్తున్నారని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,కౌన్సిలర్ శాలన్న తదితరులు ఉన్నారు..

# సోని విజన్ షాపులో జరిగిన ఫోన్ల చోరీ......కీలక ఆధారాలు, వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్

### ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్...



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

నగరంలోని ప్రముఖ విక్రయ కేంద్రమైన 'సోని విజన్' షోరూమ్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. నిందితులను పట్టుకునేలా పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుర్తుతెలియని దుండగులు షాపు తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి, స్టాక్ రూమ్‌లో భద్రపరిచిన విలువైన అధునాతన మొబైల్ ఫోన్లు చోరీ జరిగినట్లు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. షాపు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి...

### వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి

### మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి

### – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, జూన్ 11 (అక్షర కలం) జిల్లాలో చివరి దశలో ఉన్న



వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూలికొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ ప్రసాద్ బిస్మిల్ జయంతి

మందమర్రి, జూన్ 11 అక్షర కలం:

పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ దంపతులు గురువారం తన నివాసంలో రాంప్రసాద్ బిస్మిల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని, మహనీయుల జయంతి, వర్ధంతిలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



రాంప్రసాద్ బిస్మిల్ 1887 జూన్ 11న బ్రిటిష్ ఇండియాలో వాయవ్య సరిహద్దు ప్రావిన్స్ లోని షాజహాన్ పూర్ లో జన్మించారని, హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థ వ్యవస్థాపక సభ్యుల్లో బిస్మిల్ ఒకరని అన్నారు. భగత్ సింగ్ అతనిని ఉర్దూ, హిందీ భాషల్లో గొప్ప కవిగా ప్రసంసించేవారని తెలిపారు. మణిపూర్ కుట్రలో 1925 కకోరి కుట్ర వంటి వాటిలో పాల్గొని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. స్వామి దయానంద సరస్వతి రాసిన సత్యార్థి ప్రకాష్ పుస్తకం స్ఫూర్తినివ్వగా అతను ఆర్య సమాధి సంస్థతో అనుబంధం కలిగి ఉండేవారని, 1927 డిసెంబర్ 19న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి రాంప్రసాద్ బిస్మిల్ స్వతంత్ర సమరయోధుడు అయ్యారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ విప్లవకారుడని, ఆయన బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారని, ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు.

# చీరలపై ఉన్న మమకారాన్ని ఆసరాగా చేసుకుని ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

రాయికల్,జూన్ 11 (అక్షర కలం):

ఎలాంటి పండుగలు, ప్రత్యేక సందర్భాలు లేకుండానే ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం తెలంగాణ సంప్రదాయాలకు విరుద్ధమని మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వసంత సురేష్ విమర్శించారు. గురువారం రాయికల్‌లో టీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వసంత మాట్లాడుతూ. ఇటీవల జగిత్యాల పట్టణంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని మహిళలను ఆధార్ కార్డులతో పిలిపించి గంటల తరబడి వేచి ఉండేలా చేసి, చివరకు కార్యక్రమాన్ని రద్దు చేశారని ఆరోపించారు. మహిళలకు చీరలపై ఉన్న మమకారాన్ని ఆసరాగా చేసుకుని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. బతుకమ్మ చీరల పథకానికి పేరు మార్చి ఇందిరమ్మ చీరలుగా పంపిణీ చేస్తున్నారని, దీనిని మహిళలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఏ సంక్షేమ పథకమూ సక్రమంగా అమలు కాలేదని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందన్నారు.

ప్రజాసేవ పేరిట కాంట్రాక్టు పనులు చేసుకుంటూ, మధ్య మధ్యలో చీరల పంపిణీ కార్యక్రమాలతో ప్రజల్లో గుర్తింపు పొందేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో రాయికల్ పట్టణ, మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్‌కుమార్, బర్కం మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మారంపెల్లి రాణి సాయికుమార్, ఉదయశ్రీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# 370 రద్దుతో ..నెహ్రూ రికార్డును అధిగమించిన మోడీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే మున్నెన్నడూ చూడని ఒక అరుదైన మైలురాయి ఆవిష్కృతం అయ్యింది. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరిట ఏడు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధాని రికార్డును ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ బద్దలు కొట్టారు. ఇక ప్రధానిగా మోడీ సాధించిన విజయాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా భారతదేశ చరిత్ర గతిని తిప్పేవని చెప్పుకోక తప్పదు. ప్రధానంగా నెహ్రూ 370 ఆర్టికల్ పెట్టి కశ్మీర్‌ను ఇండియాకు దూరం చేస్తే..అదే 370ని రద్దు చేయడం ద్వారా ప్రధాని మోడీ చారిత్రక నిర్ణయం తీసుకుని, కాశ్మీర్‌ను భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేశారు. అలాగే కాశ్మీర్ ఇప్పుడు సంపూర్ణంగా విలీనం కావడంతో పాటు, అక్కడ వేర్పాటువాద, ఉగ్రవాద మూకలను క్రూకటి వేళ్లతో పెరివేశారు. మోడీ ధృఢ సంకాల్పినికి...చరిత్రాత్మక నిర్ణయానికి ఇది నిదర్శనంగా చూడాలి. పటేల్ తరహాలో దేశంలో ఐక్యత సాధించే యత్నాలను నేటికీ మోడీ కొనసాగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 2014 మే 26న ప్రమాణ స్వీకారం చేసిన మోడీ.. వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చి, సందిగ్ధ రాజకీయ పరిస్థితులను దాటుకుంటూ సగర్వంగా 4,399 రోజులు పూర్తి చేసుకోవడం చిన్న విషయం కాదు. తద్వారా దేశ రాజకీయాల్లో ఒకే ఒక్కడుగా కొత్త చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో భారత రాజకీయాల్లో జూన్ 10, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోడీ అధిగమించారు. అంతేగాకుండా అందరికీ దూరంగా,అంటరాని పార్టీగా ఉన్న బిజెపిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఘనత కూడా మోడీదని చెప్పాలి. అందుకు ఆయనకు కుడిభుజంగా పనిచేస్తున్న అమిత్ షా వ్యూహాలను కూడా తక్కువ చేయలేం. ఈ ఇద్దరి జంట దేశంలో భారతీయ



జనతాపార్టీ పునాదులను బలోపేతం చేసిందనడంలో సందేహం లేదు. ఇక మోడీ తీసుకున్న నిర్ణయాల్లో మరోటి అయోధ్య సమస్యకు చెక్ పెట్టడం. రావణ కాష్టంలా ఉన్న అయోధ్య సమస్యను సుప్రీం కోర్టు ముందుంచి పరిష్కరించగలగడం చారిత్రాత్మక విజయంగా చూడాలి. కోటానుకోట్ల హిందువుల గుండెల్లో ఇది చిరస్మరణీయ నిర్ణయంగా నిలిచిపోయింది. ట్రిపుల్ తల్లాక్ వంటి అనాగరిక చట్టాలను కూడా రద్దు చేయడం ద్వారా ముస్లిం మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రధానంగా ఉమ్మడి పౌరస్మృతి కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే.. భారత్‌లో విభజన రాజకీయాలకు చెక్ పడనుంది. అలాగే మహిళా బిల్లును గట్టెక్కించే ప్రయత్నంలో ఓ అడుగు పడింది. అంతేకాకుండా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహించేలా ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం మోడీ ప్రతిభకు నిదర్శనంగా చూడాలి. అలాగే అనేక దేశాల్లో పర్యటించి భారత్ ప్రతిభను చాటడమే గాకుండా ఆయా దేశాలతో సంబంధ బాధంవ్యాలను బలోపేతం చేయడంలో అద్భుత విజయం సాధించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రధానిగా జవహార్‌లాల్ నెహ్రూ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆయన కూడా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. తొలి ప్రధానిగా నెహ్రూపై దేశ పునర్నిర్మాణ బాధ్యత లు పడ్డాయి. అదే స్వతంత్ర భారతాన్ని పటిష్ఠమైన పునాదులతో పదిలంగా నిర్మించడం.. అంతేకాదు పేదరికంలో మగ్గిపోతున్న, శతాబ్దాల బానిసత్వంతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతిని సగర్వంగా తలెత్తుకు నిలిపేలా చేయడం. ఇవి మరే ప్రధానికీ ఎప్పుడూ ఎదురుకాని కఠిన సవాళ్లు అనడంలో సందేహం లేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్ని సమర్థంగా నిభాయించిన నెహ్రూ.. దేశంపై చెరిగిపోలేని ముద్ర వేశారు. అందుకు ఆనాటి ఉప ప్రధాని పటేల్ చేదోడువాదోడుగా నిలిచారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఐక్యంగా నిలబెట్టారు. అంతకుముందు స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన నెహ్రూ.. ఆ తర్వాత స్వతంత్ర భారత తొలి ప్రధానిగా.. అటు స్వయంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, ఇటు దేశ ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ.. పాలన సాగించారనడంలో సందేహం లేదు. అయితే పదవీకాలం ప్రకారం ఇన్నాళ్లుగా చెక్కుచెదరని చారిత్రక రికార్డు నెహ్రూ పేరిట ఉండగా ప్రధాని మోడీ ఇప్పుడు దానిని అధిగమించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో నెహ్రూ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజాప్రతినిధిగా ఎన్నికై దేశానికి ప్రధాన మంత్రిగా ప్రాతినిథ్యం వహించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటిదాకా 15 మంది ప్రధాన మంత్రులు గా ప్రాతినిథ్యం వహించారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో బీజేపీ తరఫున నరేంద్రమోడీ సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధానమంత్రిగా అరుదైన రికార్డును కొన్నేళ్ల క్రితమే సొంతం చేసుకున్నారు. ఇప్పుడు నెహ్రూ రికార్డును అధిగమించారు. అలాగే కోట్లాది మంది భారతీయులకు ఆరాధ్యనేతగా ఎదిగారు. ఇది ఆషామాషీ విషయం కాదు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడం మామూలు విషయం కాదు. ఇది దేశ చరిత్రలోనే ఓ అరుదైన మైలురాయిగా నిలిచిపోనుంది. 2014లో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్రమోడీ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఆయనను ప్రజలకు చేరువ చేస్తున్నాయి. 370 రద్దు, ట్రిపుల తలాక్ రద్దు, అయోధ్య, మహిళా బిల్లు వంటివన్నీ మోడీకి జననీరాజనం పట్టేలా చేసినవే. దేశంలో రాష్ట్రప్రభుత్వ అధినేతగా.. దేశాధినేతగా నరేంద్రమోడీది ఎవరికీ సాధ్యంకాని రికార్డు నెలకొల్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి గా నరేంద్ర మోడీ దేశానికి రోల్ మోడల్ అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి మంత్రి పదవికి రాజీనామా చేసి దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. సమర్థ నాయకత్వం..సుస్థిర పాలనతో భారత రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. 25 ఏళ్ల రాజకీయ అనుభవంతో ప్రభుత్వ పాలనలో వివిధ రికార్డుల్ని బ్రేక్ చేశారు. సరికొత్త రికార్డులను నెలకొల్పి సంచలన నిర్ణయాలకు కారకులయ్యారు. సాంకేతికం గా చూస్తే నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం మోడీ కంటే కచ్చితంగా ఎక్కువే. కానీ నెహ్రూ మొదటి సారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు. కానీ, 2014 మే 26న మొదటిసారి నేరుగా ప్రజా బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రధాని పీఠం అధిరోహించిన నరేంద్ర మోడీ, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజామోదంతోనే ఈ రికార్డు సొంతం అయ్యింది.

# గ్రామీణ విద్యార్థులకు కేఆర్ గైడెన్స్ ఉచిత మార్గదర్శకత్వం

**అక్షర కలం సిద్దిపేట జూన్ 11:**

సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొలుపుల రాములు నిర్వహిస్తున్న కేఆర్ గైడెన్స్ ఇంజనీరింగ్ కోర్సులపై ఉచితంగా అవగాహన కల్పిస్తోంది. ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై ఉచిత అవగాహన, మార్గదర్శక సేవలు అందిస్తూ ఆదరణ పొందుతోంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తోంది.వేలాది మంది విద్యార్థులకు దిక్సూచిగా నిలుస్తోంది. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కోర్సులు, కళాశాలలపై ఆవాహన కల్పించేందుకు సిద్ధిపేట జిల్లా ధూళిమిట్టకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొలుపుల రాములు కేఆర్ గైడెన్స్ ఏర్పాటు చేశారు.గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యా మార్గదర్శకత్వం అందించేందుకు 2020 సంవత్సరంలో దీనిని ప్రారంభించారు. సిద్ధిపేటలో అప్పటి మంత్రి తన్నీరు హరీశ్ రావు కేఆర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.నాటి నుంచి కేఆర్ గైడెన్స్ విద్యార్థులకు ఇంజనీరింగ్ ప్రవేశాలు, కళాశాలల ఎంపిక, కౌన్సెలింగ్ ప్రక్రియ, కోర్సుల ఎంపిక తదితర అంశాలపై ఉచిత సలహాలు అందిస్తోంది.ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు కౌన్సెలింగ్ పై ఉచిత మార్గదర్శనం చేస్తున్నారు.ఐదేళ్ల కాలంలో అయిదు చెందిన వేల మంది విద్యార్థులు కేఆర్ గైడెన్స్ సేవలను సద్వినియోగం చేసుకున్నారు.అనేక మంది విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ సీట్లు సాధించారు. తమకు అభిరుచి కలిగిన కోర్సులను కేఆర్ గైడెన్స్ ద్వారా ఉత్తమ కళాశాలల్లో పొంది ఉన్నత విద్యను



అభ్యసిస్తున్నారు.ప్రతి ఏటా ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కు ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలను కొలుపుల రాములు నివృత్తి చేస్తూ సరైన నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారు.ప్రతి సంవత్సరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మాజీ మంత్రి టి.హరీశ్ రావు చేతుల మీదుగా సన్మానించే కార్యక్రమాన్ని కేఆర్ గైడెన్స్ నిర్వహిస్తోంది. విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతోంది.కేఆర్ గైడెన్స్ ద్వారా అందిస్తున్న విద్యా సేవలను మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో పాటు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు మార్గదర్శనం చేయడంతో పాటు, విద్యారంగంలో చేసిన సేవలకు కొలుపుల రాములు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.కేఆర్ గైడెన్స్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో కోర్సుల ఎంపికకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మార్గదర్శనం చేయడంతో పాటు, ఉత్తమ బోధనకు గుర్తింపుగా 2021లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.అప్పటి జిల్లా మంత్రి, ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని స్వీకరించడం విశేషం.కేఆర్ గైడెన్స్ ద్వారా కొలుపుల రాములు ప్రస్తుతం పది వేల మంది విద్యార్థులకు విద్యా మార్గదర్శక సేవలు అందిస్తున్నారు. ఇందుకోసం పది వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. ఈ గ్రూపుల ద్వారా ఇంజనీరింగ్ విద్య, ప్రవేశాలు, కౌన్సెలింగ్‌కు సంబంధించిన తాజా సమాచారాన్ని నిరంతరం అందిస్తున్నారు.ఇంజనీరింగ్ విద్యపై ఉచిత మార్గదర్శనం కోసం ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు తమను సంప్రదించవచ్చునని కేఆర్ గైడెన్స్ నిర్వాహకుడు కొలుపుల రాములు తెలిపారు.ఇందు కోసం 9908134366 నెంబర్ ను వాట్సాప్ ద్వారా సంప్రదించాలని చెప్పారు. వాట్సాప్ లో సంప్రదించిన విద్యార్థులను కేఆర్ గైడెన్స్ వాట్సాప్ గ్రూపుల్లో చేర్చి అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందజేస్తామని వెల్లడించారు.

## ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

తెలంగాణ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం గురువారం ఘనంగా సత్కరించారు.




ఎంపీసీలో బుశ్రాబాను 470 మార్కుల గాను 468 మార్కులు సాధించి రాష్ట్రం లోనే మొదటి ర్యాంక్ సాధించింది. అలాగే ప్రసన్నారెడ్డి 467 మార్కులు సాయి శృతిక 466 మార్కులు సాధించి కళాశాలకు ఉన్నతమైన స్థానాన్ని అందించారు. బైపీసీలో నవ్య ఖాన్ 440 మార్కులకు గాను 436 మార్కులు అదీనా తంకీన్ 435 మార్కులు ద్రితినా రెడ్డి 435 మార్కులు అయేషా ఫాతిమా 434 మార్కులు సాధించారు. సీఈసీ లో గాయత్రి 500 మార్కుల గాను 485 మార్కులు జ్యోతిక 484 మార్కులు రిక్తా మండల్ 484 మార్కులు సాధించారు.ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు కళాశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ కృపానిధి అధ్యాపక బృందం విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అధ్యాపక బృందం మేనేజ్మెంట్ తరఫున ప్రత్యేక సన్మానం తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ముదిరాజులను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి

నేటికి అమలుకాని కాంగ్రేస్ మెనిపెస్టో హామీ
ముదిరాజులను బి.సి "ఏ" కి మారుస్థానన్న హామి
ప్రభుత్వం రాగానే మర్చిపోయిన రేవంత్ రెడ్డి
మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచితంగా
ఇవ్వాల్సిన చేపపిల్లలు
నిలేపువేసిన కాంగ్రేస్ ప్రభుత్వం
కట్టిక దరిద్రంతో దుర్భరమైన జీవితాలు
అనుభవిస్తున్న ముదిరాజులను పట్టించ్చుకొని
రేవంత్ రెడ్డి ప్రభుత్వం
సబ్సిడీ లోండ్లకు పంగ్గా నామాలు పెట్టిన
కాంగ్రేస్ ప్రభుత్వం
మత్స్యశాఖలో ముదిరాజులకు నూతన సొసైటీలు
చేయడంలో అధికారులు

ఇబ్బందులకు గురిచేస్తున్న
మెదక్ జిల్లా ముదిరాజ్ హ్యాక్కుల సాధన సమితి
అధ్యక్షునిగా పిట్ల సాయి బాబా
జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌ముదిరాజ్ హక్కుల
సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు

**అక్షర కలం సిద్దిపేట జూన్ 11:**

తెలంగాణ ముఖ్యమంత్రి ముదిరాజులకు ఇచ్చిన హామీని మరిచి



తన పాలన చేసుకుంటున్నాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ హక్కుల సాధన సమితి మెదక్ జిల్లా అధ్యక్షునిగా పిట్ల సాయిబాబా ముదిరాజ్ ని నియమించిన సందర్భంగా తూప్రాన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల సుధాకర్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి సుతారి రాజు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంతులతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి కామారెడ్డిలో నిర్వహించిన బీసీ సదస్సులో ముదిరాజ్ జాతిని బీసీ డీ నుండి బిసి ఏలోకి మారుస్తానని జీవో 15 అమలు చేసి ముదిరాజులకు న్యాయం చేస్తానని నమ్మ పలికి ఓట్లు వేసుకొని సీట్లు దండుకొని ముఖ్యమంత్రి కుర్చినెక్కినాక ముదిరాజ్ జాతిని విస్మరిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ముదిరాజ్ అంశాన్ని పక్కన పెట్టి ముదిరాజులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో ముదిరాజులకు మత్స్య శాఖలో నూతన సొసైటీలు ఇవ్వకుండా సభ్యత్వాలు ఇవ్వకుండా అనేక జిల్లాలలో అధికారులు ఇబ్బందులకు గురిచేస్తూ ఉంటే ప్రభుత్వం కనీస ఆలోచన కూడా చేయకుండా ఉండడం బాధాకరమని అన్నారు అనేక జిల్లాలలో ముదిరాజులు ఇప్పటికీ కూడా దుర్భారమైన జీవితాన్ని గడుపుతున్నారని తినడానికి తిండి కూడా లేని ముదిరాజ్ కుటుంబాలు 80 శాతం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లెల్ల సుధాకర్ ముదిరాజ్, సుతారి రాజు ముదిరాజ్, పడిగే ప్రశాంత్ ముదిరాజ్, పిట్ల సాయిబాబా ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లల కు 2026-27 విద్యా సంవత్సరా లలో ఫ్రీ విద్య కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బి.గిరిబాబు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయం నందు విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై ఆమె సానుకూలం గా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభు త్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనేక మంది జర్నలిస్టులకు ఎలాంటి వేతనాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక వారిపిల్లలనుచదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొ న్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేక పోతున్నారని, ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫ్రీ విద్య ను కల్పించాలని వారు విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. జర్న లిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్న లిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్ ఫెడరేషన్ నాయకులు, కార్యదర్శినాగరాజు,ముకుంద రావు,మహేష్,కృష్ణ,బలరాం, పరమేశ్వర నాయుడు,విజయ్, సుదర్శన్ గౌడ్, వీరన్న,తీర్థచారి,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొ న్నారు..



## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**


జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దినోత్సవంకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. యాక్సెస్ టు జస్టిస్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్




సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చిన్నమ్మ తామస్, డిసిపిఓ నరసింహ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎడ్విన్ థామస్, శ్రీలక్ష్మి, సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, విజ్జులత, మద్దిలేటి పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## బౌలర్లు అలసిపోకపోవడంతోనే

# ఫాలో ఆన్ ఆడించాం

తమ బౌలర్లు అలసిపోకపోవడంతోనే అఫ్గానిస్థాన్‌ను ఫాలో ఆన్ ఆడించామని టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ప్రస్తుతం భారత టెస్ట్ టీమ్ సంధి దశలో ఉందని, పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ విభాగంలో మార్పులు ఉంటాయని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన గిల్.. ఇది సంపూర్ణ విజయమని తెలిపాడు. 'ఇది ఒక సంపూర్ణమైన విజయం. మూడు విభాగాల్లో రాణించాం. అందుకే ఈ విజయం చాలా సంతోషాన్నిచ్చింది. వాతావరణం చాలా వేడిగా ఉంది. లంచ్‌కు ముందు లేదా మొదటి డ్రింక్స్ విరామం తర్వాతే వారిని ఆలౌట్ చేస్తే.. మా బౌలర్లు అలసిపోకుండా ఉన్నారో లేదో చూసి ఫాలో-ఆన్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. ఒకవేళ అలా కాకపోతే.. మేం ఒక రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసి.. చివర్లో అఫ్గాన్‌కు బ్యాటింగ్ అప్పగించాలని అనుకున్నాం. కానీ మాకు వేగంగా వికెట్లు దక్కాయి. దాంతో మ్యాచ్‌పై పట్టు సాధించాం. అలాగే మా ఫాస్ట్ బౌలర్లు బౌలింగ్ చేసిన తీరు కూడా అద్భుతం. మేం ఫాలో-ఆన్ ఇచ్చినప్పుడు సిరాజ్ కీలకమైన వికెట్ అందించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్రసిద్ధ్ మూడు ముఖ్యమైన వికెట్లు తీశాడు.మానవ్ సుతార్, వాషింగ్టన్, కుల్దీప్‌ల నైపుణ్యం, నాణ్యతపై మాకు ఎలాంటి సందేహం లేదు. కానీ ఎక్కువ ఓవర్లు వేయించి వారికి తగి అనుభవం దక్కేలా చూశాం. ఇలాంటి పిచ్‌లపై బ్యాటర్లను ఎలా బోల్తా కొట్టించాలి, పేస్‌ను ఎలా మారుస్తూ ఉండాలి, వేర్వేరు ఏరియాల్లో బ్యాటర్లను ఎలా పరీక్షించాలి అనే విషయాలను తెలుసుకోవడం ముఖ్యం.ఇది యువ జట్టు. ట్రాన్సిషన్ దశలో ఉంది. కాబట్టి జట్టులో మార్పులు ఉంటాయి. అయితే పరిస్థితులు, వేదికలతో సంబంధం లేకుండా ముందుగా బ్యాటింగ్ చేసినప్పుడు బోర్డుపై 350 పరుగులు ఉంచడానికి ప్రయత్నించాలి. ఎక్కడైనా సరే 20 వికెట్లు తీయగలరనే నమ్మకం మా బౌలింగ్ గ్రూప్‌పై ఉంది. జట్టులో మార్పులు జరుగుతున్నప్పుడు.. బ్యాటింగ్ గ్రూప్‌పై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. మేం అనుభవాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నాం. ఒక బ్యాటింగ్ గ్రూప్‌గా వేర్వేరు పరిస్థితుల్లో.. వేర్వేరు సందర్భాలలో ఏ విధమైన ఆట తీరు జట్టుకు ఉపయోగపడుతుందో తెలుసుకోవడానికి, బలమైన జట్టును నిర్మించడానికి మేం ప్రయత్నిస్తున్నాము. అలాగే స్కోర్‌బోర్డ్‌పై క్రమం తప్పకుండా 350-400 పరుగులు ఎలా ఉంచాలో చూస్తున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.







# టెస్ట్ క్రికెట్‌లో అనుభవం లేకపోవడంతోనే ఓటమి

టెస్ట్ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేకపోవడంతోనే ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నామని అఫ్గానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ అన్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించిందని అభినందనలు తెలిపాడు. మానవ్ సుతార్ అద్భుతమైన బౌలింగ్‌కు చేతులెత్తేసామని, పిచ్ కూడా మారిందని, స్కోర్ బోర్డు ఒత్తిడి కూడా తమ పతనాన్ని శాసించిందని చెప్పాడు. ముల్లాన్‌పూర్ వేదికగా సోమవారం ముగిసిన ఏకైక టెస్ట్‌లో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హష్మతుల్లా..ఓడినా సానుకూల అంశాలు ఉన్నాయని చెప్పాడు.'భారత్‌కు నా అభినందనలు. ఇది మాకు ఒక కఠినమైన రోజు. కఠినమైన మ్యాచ్. మ్యాచ్ ఆరంభం నుంచే మేం వెనుకపడ్డాం. మా బౌలింగ్‌లో క్రమశిక్షణ లేదు. ఆరంభం నుంచే భారత్ ఆధిపత్యం చెలాయించింది. నిజం చెప్పాలంటే.. మాకు ఈ ఫార్మాట్‌లో అంతగా అనుభవం లేదు. ఈ మ్యాచ్ నుంచి మేం చాలా నేర్చుకున్నాం.ఎందుకంటే మాకు ఈ ఫార్మాట్ ఆడేందుకు తగినన్ని అవకాశాలు లభించవు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA





# గీతూమోహన్ దాస్‌కు టాక్సిస్ బృందం విషెస్

యశ్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్' ..ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం దర్శకురాలి పుట్టినరోజు సందర్భంగా షూటింగ్‌లో గీతూకు సంబంధించిన బీటీఎస్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. 'గుండెకు హత్తుకునేలా ఉన్న ప్రతి దృశ్యం వెనుక, మాటల కంటే మౌనమే ఎక్కువగా మాట్లాడిన ప్రతి క్షణం వెనుక.. ఆమె ఉంది' అని పేర్కొన్నారు. కియారా అద్వానీ, నయనతార కథానాయికలు.



# అభిమానులతో కలసి పెద్దిని వీక్షించిన రామ్‌చరణ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన నటించిన 'పెద్ది' చిత్రాన్ని ఆదివారం రాత్రి చిత్రబృందం, అభిమానులతో కలిసి వీక్షించారు. సినిమాకు వస్తున్న స్పందన, పలు సన్నివేశాలకు ప్రేక్షకులు కనెక్ట్ అయిన తీరును గమనించిన ఆయన ఒకింత భావోద్వేగానికి లోనై కంట తడిపెట్టుకున్నారు. కొన్ని సన్నివేశాలకు ఆడియన్స్ రియాక్ట్ అయిన తీరు చూసి ఆనందించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.236 కోట్లు కలెక్ట్ చేసింది. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర అభిమానులు హవా కొనసాగగా, వీకెండ్ నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. మరో పక్క జాన్వీకపూర్ పోషించిన పాత్రపై ట్రోలింగ్ జరగగా దర్శకుడు క్షమాపణ చెప్పి అభ్యంతరకర సన్నివేశాలను తొలగిస్తామని తెలిపారు.

# హీరోయిన్లను గ్లామరస్‌గా చూపడం అలవాటే

## జాన్వీకపూర్ పై ట్రోల్స్‌కు స్పందించిన నిత్యామీనన్

'పెద్ది' సినిమా విడుదలైన తర్వాత జాన్వీ కపూర్ పాత్ర చుట్టూ నెలకొన్న వివాదం ఇంకా చర్చనీయాంశం గానే కొనసాగుతోంది. సినిమాలో హీరోయిన్‌ను మరింత గ్లామరస్‌గా చూపించారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో ఈ అంశం పెద్ద చర్చకు దారి తీసింది. పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు దర్శకులను ప్రశ్నిస్తుండగా, మరికొందరు జాన్వీ కపూర్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ వివాదంలో ఇప్పటికే నటీమణులు ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి సహా పలువురు హీరోయిన్లు స్పందించి, హీరోయిన్‌లను విమర్శించడం కంటే దర్శకులను ప్రశ్నించాలని అభిప్రాయపడ్డారు.తాజాగా ఈ అంశంపై నటి నిత్యా మీనన్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. హీరోయిన్‌లను కేవలం గ్లామర్ కోణంలో చూపించడం ఒక్క తెలుగు సినీ పరిశ్రమకే పరిమితం కాదని, దాదాపు అన్ని చిత్ర పరిశ్రమల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆమె అన్నారు. హీరోయిన్‌లను గ్లామర్ డాల్స్‌లా చూపించడం టాలీవుడ్‌లోనే ఎక్కువగా జరుగుతుందనడం సరైన అభిప్రాయం కాదు. ప్రతి ఇండస్ట్రీలోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రేక్షకులను ఆకర్షించడానికి గ్లామర్ అవసరమనే భావనతో కొంతమంది దర్శకులు, నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. సినిమాలు మరింత కమర్షియల్ అవుతున్న కొద్దీ కొన్ని సందర్భాల్లో హద్దులు దాటే పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిత్యా మీనన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో కేవలం దర్శకులనే తప్పుబట్టడం సరైంది కాదని కూడా ఆమె అభిప్రాయపడ్డారు. కొంతమంది హీరోయిన్లు గ్లామర్ పాత్రలను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రూ.14,500 కోట్ల 'హ్యాం' రోడ్ల పండుగ

## నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

## నల్గొండ నుంచే మహా అభివృద్ధి శంకుస్థాపన

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు

## కలెక్టరేట్‌లో కలెక్టర్, ఎస్పీ, అధికారులతో మంత్రి అత్యున్నత స్థాయి సమీక్ష

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షర కలం

రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. సుమారు 14,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించనున్న హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం ఈ నెల 17 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, కనగల్ వస్తున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్, బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం, బహిరంగ



సభకు ఏర్పాట్లు, ఇతర ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. హ్యాం రోడ్లతోపాటు, మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చే ఇక్కడ నుండే శంకుస్థాపనలు నిర్వహించే విషయమై సమావేశంలో మంత్రి అధికారులతో చర్చించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి తో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం చేయించి ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నందున అవకాశం ఉంటే దేవాలయ ఆధునికరణ పనులకు కూడా ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు. శిలాఫలకం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని కొరారు. అనంతరం హ్యాం రోడ్ల శంకుస్థాపన, బహిరంగ సభకు హాజరయ్యే విధంగా ప్రాథమికంగా ఏర్పాట్లు చేసేలా మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. అంతేకాక సభకు హాజరయ్యే ప్రజల కోసం టెంట్లు, కుర్చీలు, తాగునీరు, ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ , జిల్లా అధికారులతో కలిసి గురువారమే కనగల్ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు,హ్యాం రోడ్ల శంకుస్థాపనకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, అలాగే పైలాన్ ఏర్పాటు చేసే స్థలం, బందోబస్తుతో సహ పరిశీలించి నట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,డి ఈ గణేష్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో, కనగల్ సమీపంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?కనగల్ వద్ద సుమారు రూ.14,500 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హ్యాం రోడ్ల పనులకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా కనగల్ జూనియర్ కళాశాల వెనుక వైపున బహిరంగ సభ స్థలాన్ని, దేవరకొండ రోడ్డు వద్ద పైలాన్ నిర్మాణ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. అలాగే వాహనాల పార్కింగ్, చెట్ల చెన్నారం మరియు ధర్వేశిపురం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన స్థలాలను తనిఖీ చేశారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం, బహిరంగ సభ, హెలిప్యాడ్ స్థలాల వివరాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన తర్వాత సభా స్థలాన్ని ఖరారు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ముఖ్యంగా ధర్వేశిపురం దేవాలయ దర్శనం వేళల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాల మళ్లింపుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. సభ వేదిక, టెంట్లు, బారికేడ్ల ఏర్పాటుపై దిశానిర్దేశం చేశారు. ?ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిఈ గణేష్, ఇతర అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 11:

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి మండల తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో పని చేసి ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి పోషణ్' పథకం శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు.



మండలంలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొని పరిశుభ్రతతో కూడిన, రుచికరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో చిన్న అంశాల విషయంలో కూడా నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. వంట కార్మికుల సమస్యలు, పాఠశాలల వారీగా ఉన్న అవసరాలు, సవాళ్లపై వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించి పాఠశాల అభివృద్ధిని సామూహిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం తాండూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

### 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్

హైదరాబాద్, గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷–లలెళ్లు చనిపోయిన ఘటనపై సీపీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

## అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 11:

అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని చెన్నూరు అటవీ రేంజ్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి, అటవీ డివిజన్ అధికారి, గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం కొరకు అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలోని మొసళ్ళ పార్క్, ఇతర ప్రాంతాలను పర్యాటకుల కొరకు తీర్చిదిద్దాలని, తద్వారా పర్యాటక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి అధిక దిగుబడి వచ్చిందని, దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిర్ణీత తేది కంటే ముందుగానే లారీలు, హమాలి సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా




కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లు, 2వ విడతలో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి ఇండ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరు లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. 10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూరు నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మంది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అటవీ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, జిల్లాలో కమ్యూనిటీ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అడవి పై ఆధారపడి జీవిస్తున్న ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా జంగల్ సఫారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, బటర్ఫ్లై పార్క్ ను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కొనసాగుతున్న జర్మన్ భాషా శిక్షణ తరగతులను ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్, అధికారులతో కలిసి సందర్శించి తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తీపి కబురు

### జూలై కల్లా ఏఎమ్ఆర్పి కెనాల్ లైనింగ్ పనులు పూర్తి

### ఏఎమ్మార్పీ హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులను స్వయంగా పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నల్గొండ మండలంలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ.442 కోట్లతో చేపట్టిన ఏఎమ్మార్పీ హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులను స్వయంగా



పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వానకాలం పంటను దృష్టిలో ఉంచుకుని, జూలై 31 లోపు వీలైనంత ఎక్కువ మొత్తంలో పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

? అంగడిపేట నుండి మూసీ వరకు సుమారు 136 కిలోమీటర్ల మేర ఈ లైనింగ్ పనులు జరుగుతున్నాయి. 1985-86లో ఈ కాలువ తవ్వకం పూర్తయినప్పటికీ, దాదాపు 40 సంవత్సరాల తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం సహాయంతో ఈ నిధులు మంజూరయ్యాయి. లైనింగ్ పనులు పూర్తయితే నీటి వృథా తగ్గి, చివరి ఆయకట్టు భూములకు సైతం వేగంగా నీరు చేరుతుంది. దీని ద్వారా మొత్తం 2,20,000 ఎకరాలకు సాగునీటి సౌకర్యం సులభంగా లభిస్తుంది ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో మంత్రి వెంట ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ భద్రు, ఈఈ నెహ్రూ నాయక్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వాన నీటిని వడిసిపడదాం.. నీటి కొరతను జయిద్దాం-జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**

ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వర్షం ద్వారా కురిసిన నీటిని వడిసిపట్టాలని, అంతేకాక ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జల శక్తి అభియాన్ కింద జల్ సంచాయ్, జన్ భాగీదారి ప్రచార కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానం నుండి నిర్వహించిన బైక్ ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో వల్ల ఈ సంవత్సరం వర్షాలు నిరంతరం కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, అవసరం ఉన్నప్పుడు వర్షం రాకపోవడం, అవసరం లేనప్పుడు రావడం వంటి పరిస్థితులు నెలకొంటాయని , దీనిని దృష్టిలో ఉంచుకొని వర్షం కురిసినప్పుడు వాన నీటిని వడిసిపటాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఇంటింటికి ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు కూడా నిర్మించుకోవాలని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో




కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని, ఎక్కడైనా కమ్యూనిటీ సోక్ పిట్లు మంజూరు కానట్లయితే తక్షణమే వాటిని మంజూరు చేసి కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వాడుకోవాలని, ప్రత్యేకించి మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో సరఫరా చేస్తున్న తాగునీటిని వృధా చేయకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమయం ప్రకారం తాగునీటిని సరఫరా చేస్తున్నందున నీరు వృధా బయటికి పోకుండా నల్లాలు బిగించాలని, ఎట్టి పరిస్థితులలో నీటిని వృధా చేయవద్దని అన్నారు .ఆగస్టు మొదటి వారం వరకు జల్ సంచాయ్, జన్ భాగీదారి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, జిల్లాలో అందరి సహకారంతో నీటి కొరత లేకుండా వాన నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈ విషయంపై మండల స్థాయిలో పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి వాన నీటి సంరక్షణ కట్టడాలు, ప్రత్యేకించి కమ్యూనిటీ సోక్ పిట్లు, వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు, ఇంకుడు గుంతలపై దృష్టి సారించాలని, ఈ అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని వాన నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనుల్లో వేగం పెంచండి

## కలెక్టర్ చంద్రశేఖర్

## ఉదయ సముద్రం, డిండి, శివన్నగూడెం తదితర ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లాలో లోని ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ , ఏకేబీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్, ఒట్టిముక్కల, కృష్ణాపురం, చింతపల్లి,దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలు, డిండి మెయిన్ కెనాల్, నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్, శివన్నగూడెం, అంబాభవాని తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిని ప్రాజెక్టు వారీగా సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి ఇంకా ఎంత భూమి పెండింగ్‌లో ఉందో, ఎంత భూమి స్వాధీనం చేసుకున్నారో, అవార్డులు ఎంత మేరకు పాస్ అయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో అవార్డులు త్వరితగతిన పాస్ చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, నిర్మాణ పనుల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఆర్ ఎన్ఆర్



(పునరావాసం మరియు పునరుద్ధరణ) పరిధిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రయోజనాలను వేగంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, సాగునీటి లక్ష్యాల సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ నాయక్,ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.



# నల్గొండ "వైద్య చరిత్ర"లో సరికొత్త మైలురాయి

## ఐకాన్ హాస్పిటల్‌లో 100 బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు సక్సెస్

## వైద్య అసమానతలను తొలగించడమే లక్ష్యం

## మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల నిపుణులు డాక్టర్ కోడె శశాంక్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

వైద్య చరిత్రలో నల్గొండ జిల్లా సరికొత్త మైలురాయిని అందుకుంది. స్థానిక జిల్లా కేంద్రంలోని ప్రముఖ కార్పొరేట్ వైద్యశాల 'ఐకాన్ హాస్పిటల్' అత్యంత క్లిష్టమైన 100 బ్రెయిన్ ట్యూమర్ (మెదడు కణితి) శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి, వందలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపింది. గురువారం ఐకాన్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల నిపుణులు డాక్టర్ కోడె శశాంక్ ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడె శశాంక్ మాట్లాడుతూ...




ఒకప్పుడు జిల్లాలో ఎవరికైనా మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) అని నిర్ధారణ అయితే, ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని హైదరాబాద్ వంటి మహానగరాలకు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఉండేది. అక్కడ లక్షలాది రూపాయల ఖర్చులు భరించలేక అనేక పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక, మానసిక సంక్షోభంలో కూరుకుపోయేవి. ఆ దుస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతోనే నల్గొండలోనే అత్యాధునిక న్యూరో సర్జరీ సేవలను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రజల మధ్య ఉన్న వైద్య అసమానతలను తగ్గించడమే ఐకాన్ హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని డాక్టర్ శశాంక్ పేర్కొన్నారు. పెద్ద నగరాల్లో లభించే ప్రపంచ స్థాయి సాంకేతికత, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక పరికరాలను నల్గొండ ప్రజల చెంతకే చేర్చామని చెప్పారు. ప్రముఖ ప్రొఫెసర్ రాజేష్, డాక్టర్ చెరుకూరి సాయి మౌనిక, డాక్టర్ కడిమి సాయి లావణ్య నేతృత్వంలోని సమర్థవంతమైన న్యూరో సర్జరీ, క్రిటికల్ కేర్ బృందం నిరంతర కృషి వల్లే ఈ 100 క్లిష్టమైన ప్రాణాపాయ సర్జరీలు విజయవంతమయ్యాయని ఆయన స్పష్టం చేశారు.

### కుటుంబాల్లో తిరిగొచ్చిన ఆశల దీపం..

మేము కేవలం 100 శస్త్రచికిత్సలు చేయలేదు.. వంద కుటుంబాలకు కొత్త జీవితాన్ని ఇచ్చాం. ప్రతి విజయవంతమైన సర్జరీ వెనుక ఒక తల్లి తన పిల్లల వద్దకు చేరింది, ఒక తండ్రి తన బాధ్యతలను మళ్లీ స్వీకరించాడు, ఒక యువకుడు తన భవిష్యత్తును నిర్మించుకునే ధైర్యాన్ని పొందాడు. ఇది మాకు ఎనలేని తృప్తిని ఇచ్చింది అని డాక్టర్ శశాంక్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కూడా మరింత అధునాతన న్యూరో సర్జరీ సేవలను, అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో నల్గొండ జిల్లా ప్రజలకు అందిస్తామని, ఇదే ఐకాన్ హాస్పిటల్ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

## కాంగ్రెస్ హయాంలో అన్నదాతల పరిస్థితి దయనీయం

## మూడుసార్లు 'రైతు భరోసా' ఎగ్గొట్టారు

## మంత్రుల అసైన్డ్ భూముల దందా

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత సంచలన ఆరోపణలు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల కష్టాలు పట్టడం లేదు. అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నల్గొండలో నిర్వహించిన రైతు సమస్యల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మేధావులకు, విప్లవాలకు అడ్డాలైన నల్గొండ జిల్లా నుంచే రైతు పోరాటానికి శంఖారావం పూరిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా వ్యవసాయ శాఖపై సమీక్ష (రివ్యూ) నిర్వహించకపోవడం సిగ్గుచేటని కవిత విమర్శించారు. సీఎం పర్యవేక్షణ లేకపోవడం వల్లే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మూడుసార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని, మృగశిర కార్తె వచ్చినా పెట్టుబడి సాయం అందక రైతులు పుస్తెలు తాకట్టు పెట్టే పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని, కేవలం జడ్పీటీసీ ఎన్నికలు రాగానే రాజకీయ ప్రయోజనాల కోసం రైతు భరోసా వేయాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. తమ సరికొత్త పార్టీ ఐదు ప్రధానాంశాలను (పాంచజన్యం) ఎజెండాగా పెట్టుకుని ముందుకు సాగుతుందని కవిత స్పష్టం చేశారు. పిడికెడు మందితో ప్రారంభమై చరిత్ర తిరగరాసిన వాళ్లు ఎందరో ఉన్నారు.





మన పార్టీ కొత్తదైనా, సంఖ్యాబలం తక్కువైనా అధైర్యపడాల్సిన పనిలేదు. రైతుల పక్షాన రాజీలేని పోరాటం చేస్తాం" అని శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం, క్వింటాకు 6 కిలోల తరుగు తీస్తూ రైతులకు భారీ నష్టం చేకూర్చిందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా భారాన్ని కూడా రైతులపైనే మోపారని విమర్శించారు. సంస్థాన్ నారాయణ్ పూర్ వద్ద కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం మొలకెత్తి రైతులు కన్నీరు పెడుతున్నారని, అందుకే సెక్రటేరియేట్ వద్ద ధాన్యం పోసి నిరసన తెలిపామని గుర్తుచేశారు. నల్గొండ జిల్లాకు సాగునీటి ప్రాజెక్టులు కరువయ్యాయని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా నల్గొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలకు నీళ్లివ్వాలి కానీ, సీఎం కేవలం పాలమూరు గురించే మాట్లాడుతున్నారని విమర్శించారు. దిండి ప్రాజెక్ట్ సోర్స్ పాయింట్ కారణంగా మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల మధ్య గొడవలు జరిగే ప్రమాదం ఉందని, తక్షణమే సోర్స్ పాయింట్ మార్చాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు పరిశ్రమల పేరుతో వాటిని లాక్కుంటోందని ఆరోపించారు."నల్గొండ జిల్లాకు చెందిన ఒక మంత్రి హైదరాబాద్ పరిసరాల్లో ఏకంగా 200 ఎకరాల అసైన్డ్ భూములను కొని పెట్టుకున్నారు. ఎన్నికల చివరి సంవత్సరంలో అసైన్డ్ భూములకు హక్కులు (రైట్స్) ఇస్తారనే ముందస్తు సమాచారంతోనే మంత్రులంతా ఈ భూదందాకు తెరలేపారు" అని సంచలన ఆరోపణలు చేశారు. ?రైతులకు ఉచిత కరెంట్ ఎత్తివేసేందుకు, ఒక డిస్కంను ప్రైవేట్ పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కవిత హెచ్చరించారు. ఎవరితోనూ చర్చించకుండానే ప్రభుత్వం ఈఆర్సీ కి అప్లికేషన్ పెట్టుకుందని, పబ్లిక్ హియరింగ్‌లో ఈ విషయం బయటపడిందని తెలిపారు. 'రైతు డిస్కం' ప్రమాదంపై మేధావులు, రైతులు ప్రతి ఒక్కరూ మాట్లాడాలని పిలుపునిచ్చారు. చివరగా, రోడ్డు ఎక్కి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తేనే ఈ ప్రభుత్వంలో చలనం వస్తుందని, నూతనంగా ఏర్పాటైన తమ పార్టీకి రైతులు, మేధావులు సలహాలు, సూచనలు అందించాలని కల్వకుంట్ల కవిత కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముందు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం శ్రీకాంతచారికి నివాళులర్పించారు.

# ముని దేవునిపల్లి లో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణ



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండలంలోని మునిదేవునిపల్లి గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ డప్పు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ పంచాయతీ అవార్డు ప్రైజ్ మనీతో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు, ఓటరు జాబితా సవరణ, ఎల్‌నినో, వర్షాకాల చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, సాగునీరు, విద్యుత్, తాగునీటి సరఫరా, చీఖీదీా పథకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2026 ప్రకారం ఇంటి వద్దనే చెత్తను వేరు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, హరితహారం, పరిశుభ్రత, వర్షపు నీటి సంరక్షణ, గ్రామ సౌందర్యీకరణ వంటి అభివృద్ధి పనులపై ప్రజల సూచనలు స్వీకరించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దినేష్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్న సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



**అక్షర కలం సిద్దిపేట జూన్ 11:**

సిద్దిపేట పట్టణంలోని నర్సాపూర్ రెండవ వార్డులో ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవాలయాన్ని ఈ రోజు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ దర్శించుకుని అమ్మవారి ప్రత్యేక ఆశీస్సులు పొందారు.అనంతరం నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో హరికృష్ణకి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.తదుపరి గౌడ సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ నర్సాపూర్ ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి మరియు గౌడ సంఘం సంక్షేమానికి మరియు వారు ఫంక్షన హాల్ కావాలని కోరగా వారి ఫంక్షన్ హల్ నిర్మాణానికి నిధులు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, శ్రీనివాస్,ఏరాబోలు రాజిరెడ్డి,సాయి మల్లు,బండారి కనక రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్ ఎర్ర మహేందర్,టీఎంపీస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,అంబటి మహేష్,షారుఖ్ ఖాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## నముండ్ల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకశీ

**అక్షర కలం సిద్దిపేట జూన్ 11:**

ఈ రోజు సిద్దిపేట నియోజకవర్గం లోని చిన్నకోడూరు మండలం లోని మైలారం లో సీఎం రేవంత్ రెడ్డి మరియు ఇంచార్జ్ మినిస్టర్ వివేక్ వెంకటస్వామి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ మైనంపల్లి హనుమంతరావు ఇన్చార్జ్ పూజల హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చిందో హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోంది ఇందిరమ్మ ఇల్లు కావచ్చు ఉచిత కరెంటు కావచ్చు మహిళలకు ఈరోజు రేవంత్ రెడ్డి మొన్న జరిగిన పెరేడ్ గ్రౌండ్ మీటింలో తెలంగాణ రాష్ట్రంలో 553 బస్సులు మహిళలకు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా 60 వేల కోట్లు పైచిలుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులకు యజమానులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అన్నారు మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో కూడా మహిళలకు 50% అవకాశం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ గాని బిజెపి గాని మహిళలకు ఒక్క మినిస్టర్ పదవి కూడా ఇవ్వలేదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలకు మంత్రి పదవి ఇవ్వడం జరిగింది.కొండా సురేఖ మరియు ధనసరి అనసూయ సీతక్క వారికి చట్ట సభల్లో కూడా మహిళలకి గౌరవం ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎ నముండ్ల స్వప్న వెలుగు లీడర్ నముండ్ల అనూష కర్రు అరుణ గోస్కుల శారద వద్దూరి లలిత నముండ్ల గీత నిమ్మల సుగుణ ఏనుగుల ప్రమీల ద్యావ ఎల్లవ్వ నిమ్మల ఎల్లవ్వ ఏనుగుల రేణుక మరియు గ్రూపు లీడర్లు మహిళలు వార్డ్ మెంబర్ కమ్మరి బాల్ లింగం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జిల్లా అనిల్ కుమార్ జీల రాకేష్ కాశి పాక జశ్వంత్ గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మెదక్ ఖిల్లాకు దేశస్థాయిలో గుర్తింపు తేవాలి..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం జూన్11(అక్షరకలం):-**

మెదక్ ఖి ల్లాకు దేశ స్థాయిలో గుర్తింపు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం మెదక్ కిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహకారంతో మెదక్ ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రాష్ట్ర, దేశ స్థాయిలో ముందుచ్చుతామని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. ప్రజాపాలనప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ ఇతర అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ తో మెదక్ ఖిల్లా ను సందర్శించారు.మెదక్ ఖిల్లపైన ఉన్న గజశాల, దర్వాజాలు,జైలును తదితర చారిత్రక అంశాలను కలెక్టర్ ప్రతిమ సింగ్ అడిగి తెలుసుకున్నారు మెదక్ ఖిల్ల పైన ఎక్కడ డ్యామేజ్ అయింది, ఎక్కడ శిథిలావస్థకు చేరింది అనే



అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో భాగంగా ఈరోజు ఖిల్లా పైన అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల మొక్కలను, ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ జిల్లాలో దొరికిన పురావస్తు విగ్రహాలు, తదితర శాసనాలు, వివిధ అంశాలతో మెదక్ ఖిల్లపై మ్యూజియంను ఏర్పాటు చేసి మెదక్ జిల్లా చరిత్రను చెప్పే విధంగా పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం కింద నిధులు తీసుకొచ్చి మెదక్ జిల్లాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మెదక్ ఖిల్లాపై లెదర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.రాబోవు రోజుల్లో ఖిల్లా పై సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి అనువైన ప్రదేశం అని కొనియాడారు. మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నటువంటి నేపథ్యంలో జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్ /కొల్చారం జూన్ 11(అక్షర కలం):-**

గురువారం శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ



వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువుల తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

# బంగారు పతక వీరులకు అభినందనల వెల్లువ

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



ఇటీవల భూటాన్ దేశం లో నిర్వహించిన అత్యాపత్య పోటీల్లో సుమారు 10 దేశాల క్రీడాకారులతో తలపడి బంగారు పథకాలు సాధించి విజయం సాధించిన సంగారెడ్డి మండలం హనుమాన్ నగర్ గ్రామపంచాయతీ దాసుగడ్డ తండా కి చెందిన బిందు,నెనావత్ ప్రకాష్ లను కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రతిక్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన బిందు ప్రకాష్ నిరంతర శ్రమతో కఠోర సాధన తో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని వారు సాధించిన విజయం పట్ల ప్రతి ఒక్కరూ అభినందించి ప్రోత్సహించాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లుక్యానాయక్,ఉప సర్పంచ్ రామ్ చందర్,జైల్ సింగ్,గోర్ సేన రాష్ట్ర అధ్యక్షులు జగన్ విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ని గుర్తించి యజమానికి అప్పగింత :

**- ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి ;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,11)**




నారాయణపేట జిల్లా, ధన్వాడ: ధన్వాడ గ్రామానికి చెందిన సంద బాలస్వామి (తండ్రి: బాలయ్య) ఇటీవల తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే ఎస్ఐ వెంకటేష్ గౌడ్ పర్యవేక్షణలో కేంద్ర పరికర గుర్తింపు నమోదుపై సాంకేతికంగా ఫోన్ గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ స్థాయి ఆపరేటర్ శ్రీ బి. రామాంజనేయులు ప్రత్యేక శ్రద్ధగా పనిచేసి, సాంకేతిక నైపుణ్యంతో చేపట్టిన ట్రేసింగ్ ద్వారా పోగొట్టిన మొబైల్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన ధృవీకరణ కార్యక్రమాలు పూర్తయ్యాక, తేది 11.06.2026న ఆ మొబైల్‌ను సంద బాలస్వామికి తిరిగి అప్పగించారు.సంద బాలస్వామి, తమకు ఎంతో విలువైన మొబైల్ తిరిగి లభించడంతో ఆనందం వ్యక్తం చేసి, వేగంగా స్పందించి ఫోన్‌ను గుర్తించి ఇచ్చిన ధన్వాడ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్ఐ తెలిపారు: “ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి మరియు కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా నమోదు చేయించాలని సూచిస్తున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీస్ శాఖ ప్రజల ఆస్తుల రక్షణకు నిరంతరం కృషి చేస్తోంది.” పోలీసు సూచనలు **మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.**

కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేసి నమోదు చేయించండి.మొబైల్ ఐ ఎం ఈ నంబర్‌ను ముందుగానే భద్రంగా రాసి ఉంచండి.ఫిర్యాదు సమయంలో మొబైల్ బిల్లు, ఐఎమ్ఈఐ వివరాలు అందుబాటులో ఉంచండి. సమయానికి ఫిర్యాదు చేస్తే పోగొట్టిన మొబైల్ తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.

# రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా......

## - గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిడమే నా లక్ష్యం....

## - సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్.....

**మెదక్/ కొల్చారం జూన్ 11( అక్షర కలం ):-**

కొల్చారం రాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాననీ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామసభ ఏర్పాటు చేశారు ఫారెస్ట్ పోలీస్ అంగన్వాడి తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై సర్పంచ్ సంగమేశ్వర్ గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త పారిశుధ్యం సమస్యలు లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని తెలిపారు కొంతమంది ఉన్న ఎదుగుదలను తో పాటు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తే ఓర్వలేక తనపై అసత్య ప్రచారాలు చేయడం సమంజసం కాదని ఎతువు పలికారు ఏదైనా సమస్య ఉంటే గ్రామసభ ఏర్పాటు చేశామని అందులో వారి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గ్రామాలలో పెద్దమ్మ ఆలయం వద్ద డ్రైనేజ్ తాగునీరు సమస్య త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ చేతులను పెంచి పర్యావరాణి పరిరక్షించాలని సూచించారు. అటవీని ఎవరైనా ఆక్రమి స్తే



వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు వ్యవసాయ కి సంబంధించిన సమస్యలు ఏఈఓ నిరోషా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సాగుచేసినందుకు సబ్సిడీ ద్వారా విత్తనాలతో పాటు పరికరాలు అందించడం జరుగుతుందని సూచించారు. అలాగే ఎస్సై మోహినోధిన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించారని సూచించారు డ్రంకెన్ డ్రైవ్ లో దొరికితే వారికి పదివేల జరిమానా భించడం జరుగుతుందని పేర్కొన్నారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తో పాటు కారులో సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు నిరోషా శారద పంచాయతీ కార్యదర్శి వాడు సభ్యులు ఉపసర్పంచ్ శ్రీశైలం పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955